www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -126 గురువారం20 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

● బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి ● వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి ● బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన




**హైదరాబాద్,**ఎఅర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ÷ూఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. కింద రూ.4,463 కోట్ల విలువైన మిగతా2లో...



## ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

భూసేకరణలో బాధితులను పట్టించుకోరా..?

కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్టు 19, (ప్రజావినికిడి):**ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలం గాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను మిగతా2లో...



## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 19, (ప్రజావినికిడి)::** లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర మిగతా2లో...

## సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం



- ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం

**నిజామాబాద్, ఆగస్టు 19, (ప్రజావినికిడి)::** జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్


మిగతా2లో...

## కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

● కోవిడ్ రికార్డుల దాపరికం నిజమేనని ఒప్పుకోలు ● నవంబర్ 12న శిక్ష ఖరారు చేయనున్న కోర్టు ● ప్రపంచవ్యాప్త తప్పిదాన్ని చైనాపైకి నెట్టే ప్రయత్నంవెల్లడవుతున్న వాస్తవాలు..అమెరికా ఫెడరల్ కోర్టులో నేరాన్ని అంగీకరించిన ఫౌచీ సలహాదారు డేవిడ్ మోరెన్స్



**గ్రీన్‌బెల్ట్ (మేరీల్యాండ్),ఆగస్టు 19, (ప్రజావినికిడి):**కోవిడ్ మహమ్మారి చైనా లేబొరేటరీస్ నుంచి ప్రపంచంలోకి విస్తరించిందని అమెరికా చేసిన ప్రచారం అవాస్తవమని తేలిపోయింది. తాను చేసిన తప్పుల్ని చైనా మీదకు నెట్టి, ఆ దేశాన్ని అభాసుపాలు చేయాలనే ప్రయత్నాల గుట్టురట్టు అయ్యింది. కోవిడ్ సమయంలో అంతటి దుష్ప్రచారం తమ దేశంపై జరుగుతున్నా, చైనా భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టిందే తప్ప, ఏనాడు ఏ దేశాన్ని నిందించలేదు. దీనితో భారతదేశంలో కూడా చైనా లేబరేటరీల నుంచే కోవిడ్ మహమ్మారి వచ్చిందనే ప్రచారాన్ని మిగతా2లో...


2లో

## ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

## 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

● ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి ● పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి ● అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం



**హైదరాబాద్,ఆగస్టు 19, (ప్రజావినికిడి):** నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న మిగతా2లో...

## అర్హులు ఓటరు జాబితాలో.. అనర్హులు జాబితా బయట

- ఎన్నికల సంఘం

సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం



2లో

## పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు

సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ


2లో

## ప్రశ్నిస్తే..అరెస్టులా?

● మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

● నివాసాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు



**హైదరాబాద్,ఆగస్టు 19, (ప్రజావినికిడి):** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదారబాద్ సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసానిని పోలీసు లు హౌస్ అరెస్టు చేశారు. కోకాపేట్‌లోని హరీశ్‌రావు నివాసం వద్ద నార్సింగి ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు మోహరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దారుణమన్నారు. కోకాపేటలోని హరీశ్‌రావు నివాసానికి నార్సింగ్ పోలీసులు వెళ్లి, వారిని బయటికి వెళ్లకుండా ముందుగానే హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్ విషయాన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మిగతా2లో...

# 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)
పత్రాలు ఏమిటి?
గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ది పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

# ప్రశ్నిస్తే..అరెస్టులా?

(మొదటి పేజీ తరువాయి)
అక్కడికి చేరుకుని అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులకు ఆస్పత్రి సందర్శనకు వెళ్లకుండా ఎలాంటి అనుమతి లేదని చెప్పడం సరికాదన్నారు. ఆస్పత్రుల్లోని డొల్లతనం, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతా యనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అరెస్టులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై నిరంతరం బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే తలసాని హౌజ్ అరెస్ట్

సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ మరోవైపు అక్రమ నిర్బంధాలు, తప్పుడు కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు ఆస్పత్రిని సందర్శించకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆస్పత్రి సందర్శనకు వెళ్తామంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని నిలదీశారు. అక్రమ నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలనే ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలకు త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అర్హులు ఓటరు జాబితాలో..అనర్హులు జాబితా బయట

**హైదరాబాద్,ఆగస్టు 19, (ప్రజావినికిడి):**అర్హులైన ఓటరు మిగలకూడదు.. అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదని ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నిక సంఘం కార్యాలయంలో ఎస్ఐఆర్ సర్-2026పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓలు, ఈఆర్ఓలతో సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని వారిని ఆదేశించారు.
అనామలీస్, నో- మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

క్లకెయిమ్స్, అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణలు చేపట్టాలని తెలిపారు. జాబితాలోని కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని వారికి వివరించారు.

ఫారం 6, 6ం, 7, 8పై కెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చేయ్యాలన్నారు. ఓటర్లకు నోటీసుల వివరాలు బీఎల్‌వోలు స్పష్టంగా చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నో- మ్యాపింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

### - సంస్కరణలపై సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ,ఆగస్టు 19, (ప్రజావినికిడి)::**నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్

### వాటిని అప్పడే తెరిచేలా చేయకండి

### తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,ఆగస్టు 19, (ప్రజావినికిడి)::**ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

(మొదటి పేజీ తరువాయి)
మోడీ సర్కారు నిరోధించేచర్యలు చేపట్టలేదు. కాలం గిర్రున తిరిగి, నిజం నిలకడ మీద ప్రపంచానికి తెలిసి వస్తున్నది. అసలు కోవిడ్ వైరస్‌పై ప్రయోగాలు చేసింది అమెరికానే అనీ, ఆ దేశం దానికోసం నిధుల్ని కూడా సమకూర్చిందని ఆ ఆపరేషన్‌లో భాగస్వాములు అయిన మాజీ అధికారులు ఇప్పుడు స్పష్టంచేస్తున్నారు. దీనిపై అమెరికాలో నమోదైన కేసుల్లో ఇప్పటికే పలువురు అరెస్టు అయ్యారు. కరోనా పరిశోధనలకు అమెరికా నిధులు సమకూర్చిం దని ఆ దేశ మాజీ అధికారి అంగీకరించారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ వద్ద సలహాదారుగా పని చేసిన డేవిడ్ మోరెన్స్ ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారు.కొవిడ్ వైరస్‌పై పరిశోధనలకు వెచ్చించిన నిధుల రికార్డులు, ఇతర పత్రాలను అధికారిక సిస్టమ్‌లో కాకుండా, చట్టాల నుంచి తప్పించుకోవడానికి వ్యక్తిగత ఇ-మెయిల్స్‌లో దాచినట్లు పేర్కొన్నారు. కొవిడ్ పరిశోధన గ్రాంట్లకు సంబంధించి ఏప్రిల్ 2020 నుంచి ఏజెన్సీకి అందిన ప్రజా రికార్డుల అభ్యర్థనలను అడ్డుకున్నట్లు డేవిడ్ మోరెన్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఆయనను విచారించగా.. తన తప్పును అంగీకరించారు. కోవిడ్ మహమ్మారి మొదలైన సమయంలో ఆంథోనీ ఫౌచీ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్' (ఎన్ఐఏఐడీ) అధిపతిగా ఉండగా, తాను సహాయకుడిగా ఉన్నానని ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా మోరెన్స్ పేర్కొన్నారు. వుహాన్ ల్యాబ్ నుంచి కొవిడ్-19 ఉద్భవించిందన్న ఆరోపణల నేపథ్యంలో.. గబ్బిలాల్లోని కరోనా వైరస్‌లపై చేస్తున్న పరిశోధన గ్రాంటును నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ రద్దు చేయాలని నిర్ణయించుకుంది.అయితే, ఆ గ్రాంటును పునరుద్ధరించడానికి ల్యాబ్ నుంచి కొవిడ్ లీక్ అయిందన్న విషయాన్ని తప్పుడు కథనంగా చూపేలా సాయం చేస్తానని మోరెన్స్ చైనాలోని యాజమాన్యానికి హామీ ఇచ్చారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అందులో భాగంగానే కరోనా సహజసిద్ధంగా, జంతువుల నుంచే వ్యాప్తి చెందిందనే వాదనను బలంగా ప్రచారం చేయించారన్నారు. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు వారు ప్రభుత్వ ఇ-మెయిల్ ఖాతాకు బదులుగా మోరెన్స్ వ్యక్తిగత ఖాతాను ఉపయోగించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు గుర్తించామన్నారు. దీంతో ఈ విషయంపై ఆంథోనీ ఫౌచీని కూడా విచారించే అవకాశం ఉంది. కరోనాపై ప్రమాదకర పరిశోధనల కోసం చైనాలోని వుహాన్ ప్రయోగశాలకు అమెరికా నుంచి నిధులు అందాయని, ఆ వైరస్ పుట్టుకపై వాస్తవాలను అగ్రరాజ్య ఉన్నతస్థాయి వ్యక్తులు తొక్కిపెట్టారని జూన్‌లో అమెరికా మాజీ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ వెల్లడించారు. ఈ మొత్తం కుట్ర వెనుక ఉన్న వ్యక్తి.. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రధాన వైద్య సలహాదారుగా పనిచేసిన ఆంథోనీ ఫౌచీ అని పేర్కొన్నారు. త్వరలో ఫౌచీని కూడా విచారించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ కేసు విచారణలో కోవిడ్ మూలాల రికార్డులు దాచేందుకు కుట్ర పన్నినట్టు డేవిడ్ మోరెన్స్ చెప్పడం వల్ల ఇప్పుడు అంతర్జాతీయస్థాయిలో దీనిపై చర్చకు ప్రాధాన్యత ఏర్పడింది. అమెరికా అసలు రంగు బయటపడుతున్నదని పలు దేశాల్లో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)
విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు.
అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 19, (ప్రజావినికిడి):**
వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

(మొదటి పేజీ తరువాయి)
16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.


క్యూర్, ఫ్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

(మొదటి పేజీ తరువాయి)
లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయ పడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

- సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు
- సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ



**ఆగస్టు 19, (ప్రజావినికిడి):** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత వ్యవహారంపై తెలంగాణ పీసీసీ అగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకో వైపు ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరిన విషయం విదితమే. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మీరా షహర్ మేర హక్ మోహనత్‌కి హాత్ నినాదంతో యువజన కాంగ్రెస్

### బెటర్ సిటీస్ ప్రెస్ కాన్ఫరెన్స్ శంషాబాద్ పట్టణంలో పోస్టర్ లాంచ్



**శంషాబాద్, (ప్రహవినికిడి): ఆగస్టు19,** జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్,జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ మనీష్ శర్మ, రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ హమ్మద్,భవ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జిక్కిడి శివచరణ్ రెడ్డి,నా ఆదేశాల మేరకు "బెటర్ సిటీస్" కార్యక్రమంలో భాగంగా



శంషాబాద్ పట్టణంలో కాన్ఫరెన్స్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండగల్ల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్బన్ పాలిటిక్స్ మేర సహార్ మేర హక్, మెహనత్‌కి హత్ అనే నినాదంతో జరిగిన ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో అర్బన్ ప్రాంతాల్లోని రోజువారి కార్మికుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కిందివర్గాల సమస్యలపై యువజన కాంగ్రెస్ గలమెత్తింది. సఫాయ్ కార్మికులు,గరేజ్ కార్‌ఘర్ కార్మికులు, సెక్యూరిటీ గార్డులు,ఆటో మరియు ఈ రిక్షా డ్రైవర్‌లు,రేడి పత్రి విక్రేతలు, గిగ్ వర్కర్‌లు అర్బన్ రీజియన్ డివిజన్లలో ఈ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపునిచ్చింది. కార్మికుల హక్కుల కోసం యువజన కాంగ్రెస్ భవిష్యత్తులో కూడా పోరాటాలు చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చందు యాదవ్, కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్,మహేష్ యాదవ్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

### మల్కాజిగిరి సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి..



**నాగోల్,(ప్రజావినికిడి):**
సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్, కస్టమర్ కేర్ పేరుతో మోసాలు, రుణాల పేరుతో మోసాలు, మ్యాట్రిమోనియల్ మోసాలు, టిప్‌లైన్ కేసులు, ఆన్‌లైన్ భద్రత, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఓటీపీ–యూపీఐ మోసాలు, ఫిషింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఈ
కార్యక్రమంలో సుమారు 60 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. మల్కాజిగిరి సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, ఏసీపీ శివశంకర్ గౌడ్,నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, ఎస్ఐలు పి. శివ నాగ ప్రసాద్, మమతారెడ్డి పాల్గొని సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కేశవరావును కలిసిన మల్ రెడ్డి రాజశేఖర్

**నాంపల్లి, (ప్రజావినికిడి):**
తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంస్థ ఛైర్మెన్,రాష్ట్ర అధ్యక్షులు మల్ రెడ్డి రాజశేఖర్‌ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావును మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలసి శాలువాతో సత్కరించి పూల బోకెను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. కలసిన వారిలోపోలం విజయకుమార్ యాదవ్,డి.ఆర్. ప్రకాశ్ యాదవ్ (వారసుడు) ఉన్నారు.



# ఇండియాలో బలోపేతం పై దృష్టి సారించిన బాటా

**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):**
భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన పాదరక్షల బ్రాండ్ అయిన బాటా ఇండియా, మరింత బలమైన, చురుకైన కస్టమర్–కేంద్రిత వ్యాపారాన్ని నిర్మించాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,బుధవారం రోజు తన 93వ వార్షిక సర్వసభ్య సమావేశంలో తన వృద్ధి ప్రయాణంలోని తదుపరి దశను వివరించింది. ఇండియాలో అభివృద్ధి చెందుతున్న పాదరక్షల మార్కెట్‌లో తన నాయకత్వాన్ని పటిష్టం చేసుకుంటూ, సుస్థిరమైన, లాభదాయకమైన వృద్ధి కోసం బాటా ఇండియా పునాదులను బలోపేతం చేయడంపై ఉత్పాదనా ఆవిష్కరణ,పని నిర్వహణా శ్రేష్టత,డిజిటల్ దూకుడు విభాగపు పరివర్తనలను ఆధారంగా చేసుకున్న ఈ వ్యూహం దృష్టి సారిస్తుంది.
దాదాపు ఒక శతాబ్ద కాలంగా, వై ఇండియా దైనందిన జీవితంలో బాటా ఒక భాగంగా ఉంటూ, తరతరాలుగా కస్టమర్ల విశ్వాసాన్ని చూరగొన్నది. పాదరక్షలు సౌకర్యం,శైలి, విలువ సౌలభ్యాన్ని ఒకేసారి అందించాలని వినియోగదారులు ఆశిస్తుండగా ఆ విశ్వాసాన్ని మరింత సమకాలీన సందర్భంలోకి తీసుకువెళ్లడం పట్ల కంపెనీ ప్రస్తుత పరివర్తన లక్ష్యంగా చేసుకుందనీ పేర్కొంది.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో చెరువులకు మహర్దశ..

### పలు చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మధుయాష్కీ గౌడ్..

**నాగోల్,ఆగస్టు 19(ప్రజావినికిడి):**
ఎల్బీనగర్ నియోజకవర్గం లో పలు చెరువుల అభివృద్ధికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ నిధులు మంజూరు చేయించారు. ఇటీవల నియోజకవర్గంలోని పలు చెరువులను ఆయన సందర్శించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. బండ్లగూడ, నాగోల్ చెరువులతో పాటు సాహెబ్ నగర్, బి.యన్.రెడ్డి డివిజన్ లోని కాప్రాయి చెరువును కూడా సందర్శించారు. అంతకుముందు బాతుల చెరువు, కుమ్మరి కుంటలను కూడా సందర్శించి చెరువుల దుస్థితిపై అధికారులతో మాట్లాడారు. ఆయా చెరువు కట్ట లపై కొన్నింటికి వాకింగ్ ట్రాక్ లు లేకపోగా.. వాకింగ్ ట్రాక్ లు ఉన్న చోట కూడా అధ్వాన్నంగా మారి పరిసర ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్వయంగా పరిశీలించారు. ఆ చెరువు కట్టలపై లైటింగ్ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు తమ ఆవేదనను తెలియజేశారు. ఈ క్రమంలో ఇటీవల జోనల్ కమిషనర్ వికాస్ మహతో సమావేశం అయినా మధుయాష్కి చెరువుల పరిస్థితిని వివరించి ఆయా చెరువు కట్టల అభివృద్ధి, సుందరీకరణకు నిధులు



మంజూరు చేయాలని సూచించారు. ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునేలా వాకింగ్ ట్రాక్ ల ఏర్పాటుతో పాటు వీధి దీపాల ఏర్పాటు, బెంచిలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ క్రమంలో జోనల్ కమిషనర్ మధుయాష్కి సూచనల మేరకు పలు చెరువుల అభివృద్ధి సుందరీకరణకు నిధులు మంజూరు చేశారు. బండ్లగూడ చెరువు కట్ట పై వాకింగ్ ట్రాక్ లైటింగ్,బెంచీల కోసం రూ.41 లక్షలు. నాగోల్ చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ లైటింగ్, బెంచీల కోసం రూ.64 లక్షలు మన్సూరాబాద్ చిన్న చెరువు సుందరీకరణ కోసం రూ.10 లక్షలు
సాహెబ్ నగర్ కాప్రాయి చెరువు మరియు హయత్ నగర్ బాతుల చెరువు కట్టలపై వాకింగ్ ట్రాక్,లైటింగ్, బెంచీల కోసం రూ.46 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉప్పర శ్రీనివాస్, గుప్తా నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు చిరంజీవి గౌడ్,భవాని శంకర్ గౌడ్, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా రేషన్ బియ్యం అక్రమ దందా..

**ప్రభుత్వ పథకం దళారుల పాలు..**
**జిల్లాల నుండి అక్రమంగా తరలి వెళ్తున్న పేదల బియ్యం..**
**అక్రమంగా తరలి వెళుతున్న రేషన్ బియ్యం దందా ను అరికట్టాలని డిమాండ్లు..**
**మంగళపల్లి (బొంగులూరు గేట్,**
**పెద్ద అంబర్పేట్, హయత్ నగర్, చంపాపేట్, బాలాపూర్, జలపల్లి, తుర్కయంజాల్ కట్టకింద, షామీర్పేట్, చర్లపల్లి,జవహర్ నగర్,సిద్దిపేట లోని రామారాం, మేడ్చల్ లలో రేషన్ బియ్యం దందా గోడౌన్లు..**





**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదల రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకం
దళారుల పాలవుతూ కోట్ల దందా నడుస్తుందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మేడ్చల్ మల్కాజ్గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుండి ఇతర రాష్ట్రాలకు సివిల్ సప్లై అధికారుల సహాయ సహకారాలతో పేదల బియ్యం ను తరలిస్తూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. శామీర్పేట నుండి 270 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రమైన గుజరాత్ కు తరలిస్తుండగా మేడ్చల్ జిల్లా
డబిల్ పూర్ గ్రామంలో వద్ద 44 జాతీయ రహదారిపై పోలీసులు పౌర సరఫరాల అధికారులు పట్టుకొని కేసులు నమోదు చేశారంటే ఎంత తీవ్రంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జిల్లాలలో జోరుగా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిపోతుంది అనడానికి ఈ ఘటననే ఉదాహరణగా చెప్పవచ్చు. కొంతమంది అధికారుల కనుసైగల్లో పేదల నోట్లో మట్టి కొడుతూ వారికి కేటాయించాల్సిన బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేదలు మూడు పూటలు కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి సంకల్పంతో ఉచితంగా పీడిఎస్ బియ్యాన్ని అందిస్తుంటే 3 నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో దళారులు పక్కదారి పట్టించడం క్షమించరాని నేరంగా భావించాల్సి ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై సివిల్ సప్లై కమిషనర్ కఠినంగా వ్యవహరిస్తేనే ఈ దందా ఆగుతుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.

### గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న దందా

ముఖ్యంగా రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాలలో రేషన్ బియ్యం దందా గుట్టు చప్పుడు కాకుండా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ రేషన్ బియ్యం దందా ను అరికట్టేందుకు కొంతమంది అధికారులు మాత్రమే ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ అక్రమ దందా మాత్రం ఆగడం లేదని విమర్శలు ఉన్నాయి. ఎందుకంటే సివిల్ సప్లై అధికారులు కొంతమంది ఈ దందాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ భారీ స్థాయిలో మామూళ్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సివిల్ సప్లై శాఖలో కేవలం సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు మాత్రమే వీటికి అడ్డుకట్ట వేస్తున్నారు. కొన్ని జిల్లాలలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు కూడా మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఒక పక్క ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ అక్రమ రేషన్ బియ్యం దందాకు అసలు బ్రేకులు పడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క పోలీసులు,పౌర సరఫరా శాఖ అధికారులు, ఎస్ఓటి పోలీసులు రేషన్ దందాపై దాడులు చేస్తున్నప్పటికీ దందా మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా హద్దు అదుపు లేకుండా షరా మామూలే అన్న చందంగా తయారైంది.

### మొదటి వారంలోనే దందా కొనసాగింపు

ప్రతినెల మొదటి వారంలోనే అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదటి వారంలోనే ప్రభుత్వం ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తుంది. ఇదే సమయంలో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తామంటూ దళారులు ఇంటింటికి వెళ్లి దందాకు తెర లేపుతున్నారని విమర్శలు ఉన్నాయి. అదే కాకుండా చాలా వరకు డైరెక్ట్ గా డీలర్ల నుండి బస్తాలు సరఫరా అవుతున్నాయని దానికి తోడు ఏకంగా గోడౌన్ లో నుండి కూడా అక్రమంగా మాఫియా చేతికి రేషన్ బియ్యం వెళ్లడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఉచితంగా వచ్చిన రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకే కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్లులకు అమ్ముకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### పీడీ యాక్ట్ పెడుతున్న జంకని దళారులు

రేషన్ బియ్యం పక్క దారి పట్టిస్తే పీడీ యాక్ట్ పెడతామని అధికారులు హెచ్చరించిన దళారులు జంకడం లేదని తెలుస్తుంది. ముఖ్యంగా పెద్ద అంబర్పేట్, హయత్ నగర్, చంపాపేట్, బాలాపూర్, జలపల్లి,మంగళ్ పల్లి (బొంగులూరు గేట్) తుర్కయంజాల్ కట్టకింద, షామీర్పేట్, చర్లపల్లి,జవహర్ నగర్,సిద్దిపేట లోని రామారాం, మేడ్చల్ లలో రేషన్ బియ్యం దందా గోడౌన్లు చాలా ఉన్నాయి. వీటిపై గతంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్న తిరిగి రెండు రోజులకె దందా ఎదేచ్ఛగా నిర్వహించడం జరుగుతుందని ఇక ఆగస్టు నెల లో 3 నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంతో ఈ దందా మరింత జోరుగా సాగుతుందని అయినా సివిల్ సప్లై అధికారులు ఇప్పటివరకు అదే గోడౌన్ లో అడ్డాలపై దాడి చేయకపోవడం పలు అనుమానాలకు తాగేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుండి కొనుగోలు చేస్తే రైస్ మిల్లులకు తాళం వేస్తామని పౌర సరఫరాల శాఖ హెచ్చరించిన పరిస్థితుల్లో కూడా అసలు మార్పు రావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలలో సేకరించిన పేదల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని,అక్రమ రేషన్ బియ్యం తరలింపు దందాపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని సంబంధిత అధికారుల నిఘా పెంచి దళారుల ఆటలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు

# అవేక్ష డే కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెంజర్ల అంగన్వాడి భవనానికి మరమ్మతులు

### పాల్గొన్న షాద్ నగర్ డిసిపి శిరీష,అవేక్ష డేకేఆర్ సంస్థ చైర్మన్ రేవతి



**కొత్తూరు,ఆగస్టు 19, (ప్రజావినికిడి):**
రాష్ట్రంలోని పలు అంగన్వాడి కేంద్రాలను ప్లేస్కూల్ మోడల్ గా మార్చేందుకు తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని (అవేక్ష డే కేర్) సంస్థ చైర్మన్ రేవతి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో అవేక్ష డే కేర్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి భవనంలో పలు మరమ్మత్తులు చేపడుతున్నామని ఆమె చెప్పారు. అనంతరం డిసిపి శిరీష,అవేక్ష డే కేర్ సంస్థ చైర్మన్ రేవతిని శాలువాతో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు ఆడుతూ పాడుతూ విద్యను అందించేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. సొసైటీ తరపున ఇప్పటి వరకు రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువులు,వివిధ రకాల పరికరాలను అందించామని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని టీచర్లు వాటిని సద్వినియోగం చేసుకుని పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సిఐ నాగార్జున



రెడ్డి, సెక్రటరీ గౌస్,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రక్షిత మంచినీరు పేరుతో.. ప్రమాదాల సర్కిల్ గా పట్టణంలోని 26వ వార్డు

### కాలనీని ప్రమాదాలకు నిలయంగా మార్చిన మిషన్ భగీరథ..

### మెగా ఇంజనీరింగ్ సంస్థ నిర్లక్ష్యం.. -ప్రజల భద్రతకు పెను ముప్పు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందిస్తామని ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన మిషన్ భగీరథ పథకం షాద్‌నగర్ పట్టణంలోని 26వ వార్డ్ ప్రజలకు మాత్రం శాపంగా మారింది.

పైప్‌లైన్ పనులు చేపట్టిన మేగా ఇంజనీరింగ్ & ఇన్ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్,కంపెనీ నిర్లక్ష్యంతో వార్డ్ మొత్తం ప్రమాదాల సర్కిల్ గా మారింది.

నెల రోజుల క్రితం పైప్‌లైన్ కోసం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను తవ్విన కంపెనీ,ఆ తర్వాత కనీసం ఒక్క పైపు కూడా వేయకుండా అలాగే వదిలేసింది.ఫలితంగా వీధులన్నీ పెద్ద పెద్ద గుంతలతో,సిమెంటు పెల్లలతో నిండిపోయాయి.అడుగు తీసి అడుగు వేయాలంటేనే వణుకు పుడుతోంది.





**ప్రమాదాల సర్కిల్ &26వ వార్డ్**

వార్డులో పగలు చూసి నడిచినా ప్రమాదం తప్పడం లేదు.రాత్రయితే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఇళ్లకు చేరుకుంటున్నారు.ఈ దారి గుండా ఎన్నో స్కూళ్లకు విద్యార్థులు,చిన్నారుల ఈ గుంతలను తప్పించుకొని వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది.వృద్ధులు అయితే ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. బైకులు జారిపడడం, చిన్న చిన్న యాక్సిడెంట్లు నిత్యకృత్యమయ్యాయి. అలాగే వర్షం పడితే గుంతలన్నీ నీళ్లతో నిండి దోమలకు ఆవాసంగా మారి కాలనీ ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదంఉందని.దుమ్ముతో ఆస్తమా,శ్వాసకోస సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం వార్డ్‌లోకి రాలేని పరిస్థితి ఏర్పడింది.ఏదో ఒక సాకుతో.. నిర్లక్ష్యంనిర్వాకం,ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన రోడ్లను ధ్వంసం చేసి,మరమ్మతులు చేయకుండా వదిలేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**మెగా సంస్థ పై కౌన్సిలర్ ఎస్పీ శివ ఆగ్రహం**

ఈ విషయంపై వార్డ్ కౌన్సిలర్ శివ ఎస్పీ పలుమార్లు మెగా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. "ఏదో ఒక సాకుతో దాటవేస్తున్నారు. మున్సిపల్ కమీషనర్ ఫోన్ చేసినా కహానీలు చెబుతున్నారు. భగీరథ పేరు తప్ప గ్రౌండ్‌లో ఏమీ లేదు.ప్రజా భద్రతే మాకు మొదటి ప్రాధాన్యత అని కౌన్సిలర్ పూర్తి చేయని మెగా సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిషన్ అని మురిసిపోయాం. ఇంటింటికీ గంగ వస్తుందని ఆశపడ్డాం,కానీ మా వీధులను నరకంగా మార్చారు. అంటూ కాలనీవాసులు మండిపడుతున్నారు.

**పనులు త్వరితగిన పూర్తి చేయాలి..లేదంటే ఆందోళన.**

వెంటనే పనులు పునఃప్రారంభించి రోడ్లను యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన మెగా ఇంజనీరింగ్ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని 26వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో వార్డు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కౌన్సిలర్ హెచ్చరించారు.మెగా నిర్లక్ష్యం వల్ల ప్రజా ధనం వృథా కావడమే కాదు,ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# గాలిగూడ గ్రామంలో దొంగల చేతివాటం

### తాళం వేసిన ఇల్లులే వారి టార్గెట్

### స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు

**చౌదరిగుడ,(ప్రజావినికిడి):**మండలంలోని గాలిగూడ గ్రామంలో సోమవారం రోజు రాత్రి గ్రామానికి చెందిన జంబుల నర్సింలు తండ్రి కిష్టయ్య,తన ఇంటికి తాళం వేసి పెద్ద ఎలికిచర్ల గ్రామంలో జరిగే సంతకు వెళ్లి తిరిగి మరల రెండు గంటల వ్యవధిలో వచ్చి చూడగా తన ఇంటి తలుపు తాళాన్ని విరగగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న (2)ట్రంక్ పెట్టెలు ఎత్తుకొని పోయారని.దొంగలు దొంగిలించకపోయిన అట్టి పెట్టెలో 3 తులాల బంగారు నాను,3 తులాల బంగారు పూసలతాడు,మొత్తం (6)ఆరు తులాల బంగారం అలాగే(50,000)వేల రూపాయల నగదుతో పాటు,1మొబైల్ ఫోన్ దొంగిలించబడ్డాయని ఇంటి యజమాని జంబుల నరసింహులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న ఎస్సై విజయ్,పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.



# పట్టణంలోని 9వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

### పాల్గొన్న:వార్డు కౌన్సిలర్ అశోక్,ప్రజా ప్రతినిధులు

**షాద్‌నగర్, (ప్రజావినికిడి):**మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బస్వం,9వ వార్డు కౌన్సిలర్ అశోక్ పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తోలుగుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాము, గంగాధర్,లక్ష్మీకాంత్, మాధవులు,చెన్నయ్య,వినయ్, అల్లం అనిల్‌కుమార్, శేఖర్,జీఎం కన్ స్ట్రక్షన్,సిబ్బంది, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు దుర్గ,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ మహాసభను విజయవంతం చేయాలి.

### సెప్టెంబర్ 9న ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభ..

**కొత్తపేట, ఆగస్టు19, (ప్రజావినికిడి):**

ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్‌నగర్ మండల కార్యాలయంలో ఎంఆర్‌పీఎస్, అనుబంధ విభాగాల నియోజకవర్గ సమావేశం ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని సూచించారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యమకారులపై ఉందన్నారు.

దేశంలో కొనసాగుతున్న కుల వ్యవస్థ కారణంగానే మెజారిటీ అణగారిన వర్గాలు పేదరికంలో మగ్గుతున్నాయని ఆయన అన్నారు. పేదరికం,వివక్షకు కారణమవుతున్న కుల వ్యవస్థను రద్దు చేసి దోపిడీ, పీడన, అసమానతలు లేని సమసమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిపై ప్రజా ఉద్యమాలను నిర్మించాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ నేటి నుండి వివిధ బస్తీలకు డివిజన్లకు వెళ్లి నూతన కమిటీలు వేస్తూ నాలుగవ తేదీన హయత్ నగర్ సరూర్నగర్ నూతన మండల కమిటీల సభలను విజయవంతం చేయాలని మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమ గౌరవాన్ని అస్తిత్వాన్ని నిలబెట్టేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



**గ్రామ కమిటీల ఏర్పాటుపై దృష్టి**

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రాగళ్ల ఉపేందర్ మాదిగ సూచించారు. గ్రామ కమిటీల ఏర్పాటు విషయంలో నాయకులు నిర్లక్ష్యం వీడి వెంటనే గ్రామాల్లో పర్యటించి కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేని చదువుకున్న యువతను కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 5లోపు అన్ని గ్రామ, మండల కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేసి వరంగల్ జాతీయ మహాసభకు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ మాజీ ఇన్‌చార్జి ఎమ్ ఎస్ పి సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్ మాదిగ, జాతీయ నాయకులు భరత్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు మల్లె పోగు రాజు, హేమంత్, నర్సింగ్ రావు, బి.రాజు,క్రాంతి మాదిగ,సతీష్ మాదిగ, ఈ.చంటి, ఎం.అర్జున్, ఎం.రాజు, ఈ.ప్రశాంత్, ఈ.నాగరాజ్, ఎం.మల్లేష్, కె.లింగయ్య, ఈ.సునీల్, ఎం.వీరన్న, ఎం.వెంకటేష్, ఎం.మహేష్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు..

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ సేవాభావం

### విద్యార్థి గౌతమ్ ఉన్నత విద్యకు ల్యాప్‌టాప్‌తో రవీందర్ యాదవ్ చేయూత



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

ఫరూఖ్‌నగర్ మండలం భీమారం గ్రామానికి చెందిన పేద విద్యార్థి కుర్వ బుచ్చయ్య కుమారుడు గౌతమ్ ఉన్నత చదువులకు తోడ్పాటుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ల్యాప్‌టాప్‌ను అందజేశారు.సర్పంచ్ గీత వీరేశం చేతుల మీదుగా గౌతమ్‌కు ల్యాప్‌టాప్‌ను అందించారు.ఈ సందర్భంగా గౌతమ్ ఉన్నత విద్యలో రాణించి మంచి భవిష్యత్తును సాధించాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.పేద విద్యార్థుల విద్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్,నాయకులు కుర్వ సత్తయ్య,కృష్ణ,రమేష్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ రూపారెడ్డిని చంపింది విద్యార్థులే..!

### -వెలుగులోకి సంచలన నిజాలు.

**నల్గొండ ఆగస్టు 19, (ప్రజావినికిడి):**

కొండమల్లేపల్లిలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో సంచలన నిజాలు బయటకు వచ్చాయి. పదో తరగతి చదువుతున్న విద్యార్థులే ఆమెను హత్య చేశారు.జ్ఞానాన్ని అందించి, భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువునే విద్యార్థులు.. తమ చేతులతో కడతేర్చిన దారుణ ఘటన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో జరిగింది. ఈ ఘటన అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి (45) హత్య కేసులో పోలీసులు వెలికితీసిన నిజాలు సంచలనం సృష్టిస్తున్నాయి.

**ఆ రాత్రి ఏం జరిగింది?:**ప్రాథమిక వివరాల ప్రకారం కొండమల్లేపల్లిలోని జేబీ కాలనీలో నివాసముంటున్న రూపారెడ్డి భర్త ఆగస్టు 11వ తేదీ రాత్రి పనిమీద హైదరాబాద్‌లో ఉన్నారు. ఇంట్లో ఆమె ఒక్కరే ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకుని విద్యార్థులే ఆమెపై అత్యంత కిరాతకంగా దాడి చేశారు. పదునైన కత్తితో ఏకంగా 27 సార్లు పొడిచి ఆమెను అక్కడికక్కడే ప్రాణాలు తీశారు. అనంతరం ఇంట్లో ఉన్న దాదాపు రూ.4 లక్షల నగదును దోచుకెళ్లారు





**ఉలిక్కిపడేలా నిజాలు:**ఈ హత్య కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు దాదాపు 80 మంది అనుమానితులను విచారించారు. చివరకు లభించిన సాంకేతిక ఆధారాలు, సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించగా వెలుగులోకి వచ్చిన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశాయి.

కొండమల్లేపల్లి మండలంలోని రెండు వేర్వేరు తండాలకు చెందిన ముగ్గురు మైనర్ విద్యార్థులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తేలింది.వీరిలో ఇద్దరు మైనర్లు స్వయంగా ఆమె యాజమాన్యంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్‌లోనే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కావడం గమనార్హం.

హత్య చేసిన తర్వాత కూడా ఈ విద్యార్థులు ఏ మాత్రం భయం, పశ్చాత్తాపం లేకుండా మరుసటి రోజు నుంచే రోజూ బడికి వచ్చారు. పాఠశాలలో వాతావరణం ఎలా ఉందో, పోలీసులు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఎవరికీ అనుమానం రాకుండా నడుచుకున్నారు. పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి, ఇబ్రహీంపట్నం సమీపంలో ఈ ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు.

# ఎల్బీనగర్ ఎంఆర్ పిఎస్ ఇంచార్జిగా కొమ్ము రాజశేఖర్ మాదిగ

**హయత్ నగర్,(ప్రజావినికిడి):**

ఎల్బీనగర్ నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇంచార్జిగా కొమ్ము రాజశేఖర్ మాదిగ నియమితులయ్యారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎంఆర్ పిఎస్ ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఈ నియామకాన్ని బుధవారం ప్రకటించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం ప్రకటన విడుదల చేస్తున్నామని రాగళ్ల ఉపేందర్ మాదిగ ఈ సందర్భంగా వివరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంఆర్ పిఎస్ ఇంచార్జిగా నియమితులైన రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ, మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. సుదీర్ఘ కాలంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో పని చేస్తున్న తనకు కీలకమైన ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన మంద కృష్ణ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాజశేఖర్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా చట్టసభల్లో కూడా మేమెంత ఉన్నామో మాకు అంతా ప్రాతినిధ్యం అన్ని రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విస్తరించడానికి బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గం, జిల్లా,రాష్ట్ర స్థాయి నేతలకు ముఖ్యంగా మంద కృష్ణ మాదిగకు కొమ్ము రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.



## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ 641 జీవోను రద్దు చేయాలి

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**

**షాద్ నగర్ కు చేరుకున్న ప్రజా చైతన్య యాత్ర**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**సిద్దాపూర్ కు ప్రమాదంగా మారిన డంపింగ్ యార్డ్ జీవో 641 రద్దు చేయాలనిజిల్లా అభివృద్ధికి దోహదపడే పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకానికి నిధులను పెంచి సత్వరమే ప్రాజెక్టును పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర నేడు షాద్ నగర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ కూడలిలో సభ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం విలేకరుల సమావేశంలో జంగయ్య మాట్లాడుతూ బద్లావ్ జరూరి హై మార్పు కావాలి. సిపిఐ కేంద్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాలమాకుల జంగయ్య తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ప్రజా చైతన్య యాత్ర ఈనెల 21న అబ్దుల్లాపూర్మెట్ మండలంలో భారీ బహిరంగ సభతో ముగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడారు.పాల్గొన్న నాయకులు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బుద్ధుల జంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం ఎం శ్రీను పి శివకుమార్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.వంశీ,ఎం పవన్ చౌహాన్,చంద్రబాబు,ఆకాష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ముఖ్య కూడలిలో ఫీజుల బకాయి బిజెపి లాడాయి కార్యక్రమం

**ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**బీజేవైఎం పిలుపు మేరకు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు.**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం షాద్ నగర్ బీజేవైఎం అసెంబ్లీ ఇంచార్జీ పుట్నాల సాయి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అభినవ్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా విద్యార్థుల పరిస్థితుల్లో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదు.ప్రభుత్వాలుమారుతున్నాయి, పాలకులుమారుతున్నారు. కానీ విద్యార్థుల బతుకులు మాత్రంమారడంలేదు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకోవాలి.ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల పట్ల తన బాధ్యతను గుర్తించి,బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలి.

**నల్లమల్ల పులి సీఎం రేవంత్ రెడ్డి**

రేవంత్ రెడ్డి చెప్పుకునే "నల్లమల పులి" మాటలు ప్రజలను ఆకట్టుకోవడానికి మాత్రమే కాకుండా,విద్యార్థుల సమస్యలనుపరిష్కరించడంలోనూ చూపించాలి అని వారు డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ,లక్ష్మీ కాంత్ రెడ్డి,చెట్ల వెంకటేష్, శ్రీనివాస్ చారి,ఉదయ్ గౌడ్,అల్లం అనిల్, ప్రశాంత్ గౌడ్, సూర్య గౌడ్,సుధాకర్ అప్ప,శివాజీ, వివేక్,శివ, శ్రీశైలం, యాదయ్య, అభిలాష్,శ్రీధర్, విజయ్, రామక్రిష్ణ,రావుల రాకేష్,చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ వెనుక అసలు కథ ఏమిటి?

**వీఐపీతో ఫొటో దిగితే పలుకుబడి వచ్చేసినట్టేనా? -ఫొటో ఒక జ్ఞాపకం మాత్రమే.. పరిచయానికి అది ప్రామాణికం కాదు!**

సెల్‌ఫోన్ చేతిలోకి వచ్చిన తర్వాత ఫొటోకు ప్రాధాన్యం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలు, వీవీఐపీలతో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టుకోవడం కొందరికి ఒక రకమైన ప్రతిష్ఠగా మారింది. ఫొటో కనిపిస్తే చాలు. పెద్దలతో మంచి పరిచయాలున్నాయి అనే భావన కలిగించే ప్రయత్నం జరుగుతోంది. ఒక ప్రశ్న మాత్రం ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. ఒక ఫొటో నిజంగా ఒక వ్యక్తి పరిచయానికి, పలుకుబడికి, విశ్వసనీయతకు రుజువా?

**ఫొటో దిగడం తప్పు కాదు.దానికి అర్థాలు ఆపాదించడమే తప్పు**

ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులతో ఫొటోలు దిగడం సహజమే. కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులతో ఫొటోలు దిగే అవకాశం ఎవరికైనా ఉంటుంది. అందులో తప్పేమీ లేదు. ఆ ఫొటోను ఆధారంగా చేసుకుని తమకు ప్రత్యేక సంబంధాలు ఉన్నాయని చెప్పుకోవడం, అవసరమైనప్పుడు ఆ ఫొటోను ప్రభావం చూపించే సాధనంగా ఉపయోగించుకోవడం మాత్రం ఆందోళన కలిగించే విషయం. ఫొటోలో పక్కపక్కన నిలబడటం వేరు. జీవితంలో పక్కపక్కన నడవడం వేరు. ఒక కార్యక్రమంలో పది సెకన్లు పక్కన నిలబడి దిగిన ఫొటో. సోషల్ మీడియాలో సంవత్సరాల పరిచయంలా కనిపించేలా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం?

మంచివాడు ఫొటోను జ్ఞాపకంగా ఉంచుకుంటాడు.. చెడ్డవాడు ఆయుధంగా



మార్చుకుంటాడు!

సమాజంలో ప్రతి ఒక్కరి ఉద్దేశం ఒకేలా ఉండదు. మంచి చేసే వ్యక్తి తన పరిచయాలను ప్రజల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పరిచయాలను సద్వినియోగం చేసుకోవచ్చు. కొందరు వ్యక్తులు మాత్రం ప్రముఖులతో దిగిన ఫొటోలను తమ వ్యక్తిగత పలుకుబడికి ప్రచారంగా వాడుకునే ప్రయత్నం చేస్తారు. సోషల్ మీడియాలో స్టేటస్‌లు పెడుతూ, ఫొటోలను వైరల్ చేస్తూ, తమ వెనుక పెద్దల అండ ఉంది అనే సంకేతాన్ని ఇవ్వాలని చూస్తారు. ఇలాంటి ప్రచారం కొన్నిసార్లు సామాన్య ప్రజలను మాత్రమే కాదు. సంబంధిత అధికారులను కూడా ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉంది.

**సెల్ఫీకి సాక్ష్యం అనే ముద్ర వేయొద్దు!**

ఒక వ్యక్తి ఎవరితో ఫొటో దిగాడో చూసి అతని మంచితనాన్ని అంచనా వేయడం ప్రమాదకరం. అదే విధంగా ఫొటోలో కనిపించిన ప్రముఖుడి వ్యక్తిత్వాన్ని కూడా ఆ ఫొటో ఆధారంగా తీర్పు ఇవ్వడం సరికాదు. ఫొటో ఒక క్షణాన్ని చూపిస్తుంది.వ్యక్తిత్వం మాత్రం సంవత్సరాల ప్రవర్తనలో కనిపిస్తుంది. ఎవరైనా ప్రజాప్రతినిధితో ఫొటో దిగవచ్చు. అధికారితో సెల్ఫీ తీసుకోవచ్చు. వీఐపీతో కలిసి నిలబడవచ్చు. కానీ ఆ పరిచయం వల్ల చట్టం మారదు. నిబంధనలు మారవు. అక్రమానికి అనుమతి రాదు. బాధ్యత నుంచి మినహాయింపు లభించదు.

**అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా అప్రమత్తంగా ఉండాలి**

ఇక్కడ తప్పు కేవలం ఫొటోలు పెట్టే వారిదే కాదు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలకు కూడా బాధ్యత ఉంది. తమతో దిగిన ఫొటోలను కొందరు వ్యక్తులు ఎలా ఉపయోగించుకుంటున్నారో గమనించాలి. ప్రజా కార్యక్రమాల్లో అందరితో ఫొటోలు దిగడం ప్రజాస్వామ్య సంస్కృతిలో భాగమే. ఎవరైనా తమ ఫొటోను చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రజలను బెదిరిస్తున్నారని లేదా తమ పలుకుబడిని దుర్వినియోగం చేస్తున్నారని తెలిసినప్పుడు సంబంధిత వ్యక్తులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పక్కన నిలబడిన ప్రతి వ్యక్తి మన మనిషి కాదు.. ఫొటోలో కనిపించిన ప్రతి పరిచయం వ్యక్తిగత సంబంధం కాదు.

**సోషల్ మీడియా యుగంలో జాగ్రత్త అవసరం**

గతంలో ఒక ఫొటో ఆల్బమ్‌లో ఉండేది. ఇప్పుడు ఒక ఫొటో క్షణాల్లో వేల మందికి చేరుతుంది. అందుకే ఫొటోకు బాధ్యత కూడా పెరిగింది. ఒక ఫొటోను పెట్టి దానికి తప్పుడు అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇవ్వడం.దాన్ని పదేపదే స్టేటస్‌లలో పెట్టడం.. ప్రముఖుల పేర్లను ఉపయోగించుకోవడం.. ఇవన్నీ చూస్తున్న ప్రజల్లో అపోహలకు దారితీయవచ్చు. అందుకే సోషల్ మీడియా వినియోగదారులు కూడా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఫొటో చూసి మనిషిని నమ్మకండి.. అతని పనిని చూసి నమ్మండి.

**అసలు కొలమానం ఫొటో కాదు.. పని!**

సమాజంలో నిజమైన గౌరవం ఎవరి పక్కన నిలబడ్డామన్నదానితో రాదు. ఎవరికి ఉపయోగపడ్డామన్నదానితో వస్తుంది.

పేదవాడి సమస్య పరిష్కరించిన వ్యక్తికి ఫొటో అవసరం లేదు. విద్యార్థికి సహాయం చేసిన వ్యక్తికి వీఐపీ సెల్ఫీ అవసరం లేదు. గ్రామ సమస్య కోసం అధికారుల చుట్టూ తిరిగిన వ్యక్తికి సోషల్ మీడియా ప్రచారం అవసరం లేదు.

పని మాట్లాడితే పరిచయం అవసరం లేదు.

వ్యక్తిత్వం ఉంటే ఫొటో ఆధారం అవసరం లేదు.

నిజాయితీ ఉంటే పలుకుబడి ప్రచారం అవసరం లేదు. వీఐపీలతో ఫొటోలు దిగడాన్ని ఎవరూ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఆ ఫొటోలను చూపించి తమకు లేని సంబంధాలను ఉన్నట్లుగా ప్రచారం చేయడాన్ని మాత్రం ప్రశ్నించాల్సిందే.

మీరు ఎవరితో ఫొటో దిగారన్నది ముఖ్యం కాదు.

మీ వల్ల ఎంతమందికి మేలు జరిగిందన్నదే.

ఫొటోలో పక్కన నిలబడటం క్షణం మాత్రమే.

సమాజంలో మనం సంపాదించుకునే పేరు. మనం చేసిన పనుల మీదే ఆధారపడి ఉంటుంది.

సెల్ఫీతో సాన్నిహిత్యం రాదు..

స్టేటస్‌తో గౌరవం రాదు..

ఫొటోతో పలుకుబడి రాదు..

మంచి పనితోనే మనిషికి నిజమైన గుర్తింపు వస్తుంది!

# మానవాళి చరిత్రలోనే అత్యంత తీవ్రంగా ఎల్ నినో..!

### ..హెచ్చరిస్తోన్న సైంటిస్టులు..!


**ఆగస్టు 19, (ప్రజావినికిడి):**
ట్రాపికల్ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న 'ఎల్ నినో' పర్యవసానాలు మానవాళి చరిత్రలోనే అత్యంత తీవ్రంగా ఉండబోతున్నాయని శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాది నవంబర్-డిసెంబర్ నాటికి ఇది పీక్ స్టేజ్ కి చేరుకుని, ప్రపంచ ఉష్ణోగ్రతలను మునుపెన్నడూ లేని రికార్డు స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూమధ్యరేఖకు సమీపంలోని పసిఫిక్ సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఇప్పటికే సూపర్ ఎల్ నినో స్థాయికి చేరుకున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అయితే దీనికంటే ఎక్కువగా శాస్త్రవేత్తలను భయాందోళనకు గురిచేస్తున్న అంశం ఏమిటంటే.. రాబోయే నెలల్లో సముద్ర గర్భంలో దాగి ఉన్న భారీ ఉష్ణ నిల్వలు బయటపడనుండటమే.

ప్రస్తుత అంచనాల ప్రకారం.. పసిఫిక్ సముద్ర అంతర్భాగంలో ఉన్న వేడి, గతంలో తీవ్ర విపత్తులను ౹ా 1982-83, 1997-98 2015-16ద్ద శక్తివంతమైన ఎల్ నినో తీవ్రతలను కూడా దాటిపోయింది. సముద్రం వేడెక్కుతున్న వేగం, అంచనా వేస్తున్న తీవ్రత, సముద్రంలో దాగి ఉన్న వేడి పరిమాణం.. ఇలా పలు అంశాల్లో ఈసారి అన్ని పాత రికార్డులు తుడిచిపెట్టుకుపోతున్నాయని ప్రముఖ వాతావరణ విశ్లేషకులైన కొలిన్ మెక్కార్తీ జాతీయ మీడియాకు తెలిపారు.

**వాతావరణంలో ఊహించని మార్పులు**

మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో అసాధారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతింటాయని అంచనా వేశారు. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం, కరువులు, తుఫానులు, తీవ్రమైన వేడిగాలులు (హీట్వేవ్స్) సరళి మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సెకండాఫ్లో ఎల్నినో మరింత బలపడి, నవంబర్-డిసెంబర్ నాటికి గరిష్ట స్థాయికి చేరనుంది. ఇది గనక నిజమైతే.. గతంలో సంభవించిన అతి పెద్ద ఎల్ నినోల రికార్డులన్నీ బద్దలవుతాయి.



**2027 నాటికి మరింత భయానక పరిస్థితులు**

మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న వాతావరణ మార్పులతో ఈ శక్తివంతమైన ఎలినినో తోడైతే.. 2027 ప్రారంభం నాటికి భూమి సగటు ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవానికి ముందు నాటి ఉష్ణోగ్రతల కంటే దాదాపు 2 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉంది. ఇది సంభవిస్తే, గత వందల వేల సంవత్సరాలలో భూగ్రహం చూడని విపరీతమైన వేడి వాతావరణంలోకి మనం అడుగుపెట్టినట్లేనని పరిశోధకులు చెబుతున్నారు. రాబోయే 12 నుండి 18 నెలల కాలంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన వాతావరణ వైపరీత్యాలు పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువులు, వర్షపాతం, రుతుపవనాల గమనంలో మార్పులు, మరికొన్ని చోట్ల సముద్ర మట్టాలు పెరిగి వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని వార్నింగ్ ఇస్తున్నారు. మొత్తానికి.. రాబోయే కొన్ని నెలలు భూమి వాతావరణ వ్యవస్థకు అత్యంత తీవ్రమైన పరీక్షా కాలంగా మారనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# సవాళ్లను స్వీకరిస్తేనే ప్రజలు ఆదరిస్తారు !



సవాళ్లను స్వీకరించకుండా..సమస్యలను పరిష్కరించకుండా ఎల్లకాలం పాలన సాగించడం సాధ్యం కాదు. ముఖ్యంగా ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకపోతే ప్రజలు నిరంతరాయంగా ఓటేస్తారని అనుకోవడం కూడా పొరపాటే. ఈ దేశంలో మహామహులను ఓడించిన చరిత్ర ఉంది. భారతీయ జనతాపార్టీ కూడా ఇప్పుడు అదే కోవలోకి వస్తుంది. ఇటీవల ఎర్రకోట మీదుగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రస్తావించారు. దీనిపై ఎప్పుడో పార్లమెంట్ ఆమోదించినా, మళ్లీ ప్రధాని పదేపదే అదే విషయం ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడున్న 542 లోక్‌సభ సీట్లకు మహిళా రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. ఎందుకంటే ఒకే సమస్యలను పదేపదే ఎత్తి చూపడం ద్వారా ప్రజల్లో కూడా విసుగు తెప్పిస్తుంది. ఇకపోతే డీలిమిటేషన్ కూడా రాజకీయ లబ్ధికోసమే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఈ క్రమంలో ఈ రెండు విషయాల్లో మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో గట్టెక్కించాలనుకున్న మోడీ ద్వయం వ్యూహం బెడిసి కొట్టిందనే చెప్పాలి. ఈ క్రమంలో త్వరలోనే యూపి, పంజాబ్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇందుకోసమేనా అన్నట్లుగా బిజెపి కూడా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించు కుంది. కొత్తగా కొందరిని పార్టీలోకి తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం ద్వారా ముందుకు సాగాలని బిజెపి చూస్తోందనడానికి ఈ కూర్పు నిదర్శనంగా చూడాలి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. అయితే ఇది చెప్పుకోదగ్గ రీతిలో లేదు. ఎందుకంటే ప్రజలు ఆశిస్తున్నది ఇది కాదు. వారు కోరుకుంటున్నది ఇలాంటి మార్పులు కావు. సమాజంలో వస్తున్న మార్పులపై స్పందించాల్సిన అవసరం ఉంది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత, విద్యార్థుల్లో ఆలోచనలు మారుతున్నాయి. జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలన్న ఆలోచనలకు అనుగుణంగా బిజెపిలో మార్పు కనిపించడం లేదు. పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం గురించి చర్చించడం లేదని అనిపిస్తోంది. ఎందుకంటే యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో అనేకానేక సంస్కరణలు తీసుకుని వచ్చింది. మౌళికరంగంలో అనేక మార్పులు తెచ్చింది. దేశంలో అభివృద్ధిని పరుగులు పెట్టించింది. రోడ్డు, రైల్వే రంగాల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. ఎన్నడూ ఊహించని విధంగా పురోభివృద్ధి కనిపిస్తోంది. అయితే విమానయానరంగం అందనంత ఎత్తులో ఉంది. తిరుపతికి వెళ్లాలంటే భయపడే స్థితలో విమాన టిక్కెట్ రేట్లు పెరిగాయి. విమయానయాన రంగాన్ని ప్రజలకు చేరువ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇక అన్నింటికి మించి విద్యా,వైద్యరంగాలు నీరుగారి పోతున్నాయి. చదువుల, వైద్యం ప్రజలు భరించలేనంత భారంగా మారాయి. వీటిపై కేంద్రం దృష్టి పెట్టడం లేదు. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలి. అలాకాకుండా అభిజిత్ దీప్కేకు ఆప్‌తో సంబంధాలు ఉన్నాయని వాదించడం సరికాదు. యువతలో వచ్చిన ఆందోళనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఏమి కోరుకుంటున్నారో అధ్యయనం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నదన్నదే ముఖ్యం. కమలం పార్టీ బాగా విస్తరించిందని, తన కాళ్లమీద తాను నిలబడిందని, ప్రపంచంలో ఎవ్వరికీ లేని కార్యకర్తల బలం ఉందని విర్రవీగితే....ప్రజలు ఊదితే వచ్చే గాలిలో కొట్టుకు పోగలరు. పార్టీ వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ నిజానికి పటిష్టంగానే ఉందని ఒప్పుకోక తప్పదు. ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచుకోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది. అయినా 2024 ఎన్నికల్లో కేవలం 240 సీట్లు మాత్రమే సాధించింది. దీంతో ఎన్‌డిఎ బలంతో మళ్లీ పగ్గాలు చేపట్టింది. నిజానికి ఇదే ఓ హెచ్చరికగా బిజెపి తీసుకోవాలి. అలా కాకుండా ప్రత్యర్థులను బలహీనపరిచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. చివరకు బెంగాల్‌ను సైతం వశపరచుకుంది. తిరుగులేని శక్తిగా ఎదిగిన తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నించగల శక్తి పార్టీలో ఎవ్వరికీ లేకుండా పోయింది. మద్దతు ఇస్తున్న పార్టీల్లో టిడిపి సైతం ఎదిరించే స్థితిలో లేదు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల నిరసన ఈ పరిణామాలపై ఆత్మావలోకనం చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం. దశాబ్ద కాలానికి పైగా మోదీ ఒక రాజకీయ భావజాలాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పుడు కొంచెం దానినుంచి బయటకు వచ్చి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ అధ్యక్షుడితో సహా అన్ని నియామకాల విషయంలో మోడీ ద్వయం పెత్తనమే సాగుతోంది. ఇప్పుడు కొత్త కార్యవర్గ కూర్పులోనూ అదే కనిపిస్తోంది. అయితే ఇది చాలదని గుర్తించాలి. ప్రజలకు మంచి చేసుకోవడానికి ఇంకా మంచిపనులు అనేక చేయాలి. ధరలను అదుపు చేయడం మొదలు, నిరుద్యోగ యువతను ఉపాధి, ఉద్యోగాల బాట పట్టించడం ముఖ్యం.

# కశ్మీర్‌లోకి 10వేల మంది ఉగ్రవాదుల తరలింపు

## - నసీర్ మాద్నీ సంచలన వ్యాఖ్యలు

**లాహోర్,ఆగస్ట్19:** పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ మతబోధకుడు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని బహావల్‌నగర్‌లో ఆగస్టు 14న జరిగిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన నసీర్ మాద్నీ కశ్మీర్ గురించి పలు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఉగ్రసంస్థ ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్ కశ్మీర్‌లోకి 10 వేల మంది ఉగ్రవాదులను పంపించినట్టు చెప్పాడు. దీంతో, కశ్మీర్‌లో ఉగ్ర నెట్‌వర్క్ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం అవుతోంది. హాఫీజ్ సయీద్ సారథ్యంలోని లష్కరే తొయిబా భారత్‌లో అనేక దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి హాఫీజ్‌పై పలు కేసులు నమోదయ్యాయి. 26/11 దాడుల్లో మంది పాక్ ఉగ్రవాదులు సముద్రమార్గంలో ముంబైలోకి ప్రవేశించి నాలుగు రోజుల పాటు మారణ హోమం సృష్టించారు. ఈ ఉగ్రవాద దాడిలో 166 మంది మరణించగా 300 మంది గాయపడ్డారు. ఇక గతేడాది పహల్గాం దాడిలో 26 మంది సాధారణ పౌరులు కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి జమ్మూలోని కోర్టు హాఫీజ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి, అమెరికా కూడా ఎల్‌ఈటీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి.

# కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం

## అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో 9మంది మృత్యువాత

## మృతులంతా చికిత్స కోసం వచ్చిన బంగ్లాదేశీయులుగా గుర్తింపు

**కోల్‌కతా,ఆగస్ట్19:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మిర్జా గాలిబ్ వీధిలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో 9 మంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 1.45 నిమిషాలకు ప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నిమాపక సిబ్బంది తో పాటు పోలీసులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. దట్టమైన పొగ కమ్ముకోవడం వల్ల పై అంతస్తులకు చేరుకోవడానికి అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందిపడింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్




వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

# ఆర్థిక వృద్ధి కంటే అసమానతల పెరుగుదలే ఎక్కువ!

గడచిన పదేండ్లలో ప్రపంచ వృద్ధి రేటులో పెద్ద మార్పు లేదు. కానీ అదే సమయంలో కొంత మంది సంపద విపరీతంగా పెరిగింది. ధనవంతుల సంఖ్యలో కూడా అదే తీరు. పేదలు మరింతగా పేదలౌతున్నారు. ఎందుకిలా జరుగు తోంది యుబిఎస్ అనే పెద్ద స్విస్ బ్యాంకు 2026 సంవత్సర ప్రపంచ సంపద నివేదికను ఇటీవలే విడుదల చేసింది. దానిలో కొన్ని అంశాలు ఇలా ఉన్నాయి. ఒక బిలియన్ అమెరికన్ డాలర్లు(వంద కోట్ల డాలర్లు, ప్రస్తుత విలువ ప్రకారం రూ.9,562 కోట్ల 34లక్షల,50వేలు) అంతకు మించి సంపద ఉన్నవారి సంఖ్య 2025లో ప్రపంచంలో 3,302 మంది ఉన్నారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 383 మంది(13.1శాతం) పెరిగారు. వీరిలో వెయ్యి మందికి పైగా అమెరికా, 562 మంది చైనా, 211 మంది మనదేశంలో ఉన్నారు. తరువాత స్థానాల్లో జర్మనీ 193, రష్యాలో 122 మంది తేలారు. సగటున వీరి సంపద అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 25శాతం పెరిగింది. ప్రపంచ వృద్ధి రేటుకు ఎన్నోరెట్లు ఎక్కువ. దక్షిణ కొరియా, హంగరీలో పెరుగుదల రేటు రెట్టింపు కాగా, చిలీలో 80, చెక్, మెక్సికోలలో 60, బ్రెజిల్, గ్రీస్‌లలో యాభై శాతానికి మించి ఉంది. ఈ వివరాలు 2025 ఏప్రిల్ నుంచి 2026 ఏప్రిల్ సమాచారం మేరకు వెల్లడించారు. దక్షిణ కొరియాలో ఏడాది కాలంలో బిలియనీర్లు 31 నుంచి 52కు పెరిగారు.అయితే ప్రపంచ మంతటా అలాగే ఉందా కొన్ని దేశాల్లో స్థిరంగా, కొన్నిచోట్ల తగ్గారు. చిలీలో పెరగకపోగా థాయ్‌లాండ్‌లో 25 నుంచి 22కు, సౌదీ అరేబియాలో19 నుంచి 16కు తగ్గారు. గతంలో లక్ష రూపాయల సంపద ఉంటే లక్షాధికారి అని పిలిచారు. ఇప్పుడు వారి స్థానంలో మిలియనీర్ (అంటే కనీసం పది లక్షలు)లు వచ్చారు. ఇది కూడా అమెరికన్ డాలర్లలో లెక్కవేస్తున్నారు. ఇలాంటి వారు గతేడాది 1.5శాతం మంది పెరిగారు. దీన్నే మరో విధంగా చెప్పాలంటే రోజుకు 2,680 మంది కొత్తగా మిలియనీర్లు అయ్యారు. తూర్పు ఐరోపాలో ఈ వృద్ధి రేటు ఎక్కువగా ఉంది. గతేడాది మొత్తం పదిలక్షల మంది కొత్తగా మిలియనీర్ల జాబితాలో చేరితే వారిలో సగం మంది ఒక్క అమెరికాలోనే ఉన్నారు. ప్రపంచంలో అధిక సంపద ఉన్న దేశం అమెరికా అన్న సంగతి తెలిసిందే. అయితే అక్కడి జనాలందరూ ధన వంతులా అన్నది అసలు సమస్య. సగటు ఆదాయం, సగటు సంపదకూ, మధ్యగత రాబడి, సంపదకూ తేడా ఉంది. దాన్ని అర్థం చేసుకుంటే వాస్తవ పరిస్థితి తెలుస్తుంది. ప్రపంచంలో అత్యంత ధనికుడు ఎలన్ మస్క్ అమెరికాలో ఉన్నాడు. అయితే అమెరికన్లందరూ ఎలన్ మస్క్‌లు కారు. మనదేశంలో అంబానీ, అదానీలు ఎలా ధనవంతులో జనం అందరి స్థితి అది కాదని తెలిసిందే. యుబిఎస్ నివేదిక 30 ధనిక ఆర్థిక వ్యవస్థలున్న దేశాల గురించి సగటున ఒక వ్యక్తి సంపద ఎంత అని విశ్లేషించింది.ఒక దేశ సంపద విలువను జనాభాతో భాగిస్తే సగటు ఎంతో తెలుస్తుంది. ఒకడి దగ్గర లక్ష, మరొకడి దగ్గర వెయ్యి రూపాయలుంటే సగటు ఇద్దరి రూ.50,500 అవుతుంది. లొట్టలేసుకుంటూ చెప్పే ఈ అంకెలతో రెండవ వాడికి ఏమైనా ప్రయోజనం ఉంటుందా! ఈ లెక్కన స్విట్జర్లాండ్ సగటు సంపదలో మొదటి స్థానంలో ఉంటే అమెరికా రెండవది. మీడియన్ సంపద (మధ్యగత)ను చూస్తే అదే అమెరికా 28వ స్థానానికి దిగజారింది.మరో మాటలో చెప్పాలంటే 27 దేశాలు మెరుగ్గా ఉన్నాయి. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి. ఒక ఊరిలో పది మంది ఉంటే ఒక్కొక్కరి దగ్గర వెయ్యి రూపాయలు ఉన్నాయను కుందాం. సగటున చూసినా, మధ్యగతంగా చూసినా వెయ్యి రూపాయలే ఉంటాయి. అంటే సంపద అందరి దగ్గరా సమంగా ఉన్నట్లు. అదే ఊరిలోని మరో పది మందిలో ఒకడి దగ్గర లక్ష ఉండి తొమ్మిది మంది వద్ద వెయ్యి ఉంటే సగటున ఒక్కొక్కరి దగ్గర 10,900 ఉన్నట్లు మధ్యగత సంపద వెయ్యే ఉంటుంది. రెండవదే వాస్తవం. అందుకే సగటు సంపదలో



అమెరికా రెండవది, మధ్యగతంలో 28వది. మరో ఉదాహరణగా బ్రిటన్‌ను చూద్దాం. ముప్ఫయి దేశాల జాబితాలో సగటులో 21, మధ్యగతంలో 13వదిగా ఉంది. దీని అర్థం ఏమిటంటే అమెరికా కంటే సాధారణ పౌరుల పరిస్థితి బ్రిటన్‌లో మెరుగ్గా ఉంది, అసమానతలు తక్కువగా ఉన్నట్లు. మరికొన్ని వివరాలను చూద్దాం.అమెరికన్ డాలర్ల ప్రాతిపదికన సంపద విలువ.దేశం మధ్యగత సగటు గినీచైనా 27,273 75,731 70.9భారత్ 3,755 16,500 80.2పాక్ 2,076 5,226 74.4బంగ్లా 3,842 9,786 75.0నేపాల్ 1,685 4,672 77.6శ్రీలంక 8,615 23,991 77.2ఎగువన ఉన్న అంకెలు చెబుతున్నదేమిటి గినీ కోయఫిషియంట్ ప్రాతిపదికన 0 నుంచి 100వరకు పాయింట్లను చూస్తే ఎంత తక్కువ ఉంటే అంతగా అసమానతలు తక్కువగా, ఎంత ఎక్కువ ఉంటే అంతగా ఎక్కువ ఉన్నట్లు పరిగణిస్తారు. ఇదే విధంగా సగటుతో పోల్చినపుడు మధ్యగత ఎక్కువగా ఉంటే జనాల రాబడి లేదా సంపద ఎక్కువగా ఉన్నట్లు. ఈ వివరాల ప్రకారం చైనాలో కూడా సంపద అసమానతలు ఉన్నాయి. మనదేశం, ఇతర ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే తక్కువగా గిని ఉందంటే అర్థం అసమానతలు తక్కువగా ఉన్నట్లు పరిగణిస్తున్నారు. మనం అగ్ర స్థానంలో ఉన్నాం. అమెరికాలో 77 ఉంది. ప్రజాస్వామిక దేశాలలో ఇంతగా అసమానతలు ఉండటం ఏమిటి అక్కడే తొలి ట్రిలియనీర్-ఎలన్‌మస్క్ అవతరించాడు. మన నేతలు జీడీపీ చూశారా 'యుపిఏ హయాంకంటే మేం పెంచాం' అని గొప్పలు చెప్పుకుంటున్నారు. జీడీపీ అంటే సంపద కాదు, ఒక ఏడాదిలో వస్తువులు, సేవల ద్వారా సృష్టించిన ఉత్పత్తి విలువ. తాము 2024 నాటికి ఐదులక్షల కోట్ల డాలర్ల స్థాయికి జీడీపీని పెంచుతామని మోడీ సర్కార్ ఘనంగా చెప్పుకుంది. మోడీ అధికారంలోకి వచ్చినపుడు 2014లో 2.04లక్షల కోట్లుగా ఉన్నది 2026లో 4.15లక్షల కోట్లకు(అంచనా) చేరింది. ఇప్పుడు 2029 నాటికి ఐదు లక్షల కోట్లకు చేరుస్తామని కొత్త గడువు చెప్పారు.సోవియట్ యూనియన్ రద్దయిన తరువాత రష్యాలో ఉన్న ప్రభుత్వ సంపదలన్నింటినీ కొంతమంది పెద్దలు కొట్టేశారు. అమెరికా నయా ఉదారవాద పెట్టుబడిదారీ మేధావులు ఇచ్చిన సలహాల మేరకు ఇది జరిగింది. పుతిన్ ఇతర నేతలు వారి సలహాను పాటించారు గనుక రష్యా పోటీకి రాకుండా ఉండేందుకు ధనికదేశాల్లో ఒకటిగా పరిగణించి రాజీమార్గంగా జి7 కూటమిని జి8గా కూడా మార్చారు. అయితే ఆ ప్రయోగం వికటించింది. ఆర్థిక అసమానతలు చాలా ఎక్కువగా ఉన్న దేశాలలో ఇప్పుడు రష్యా ఒకటి. ఇక గల్ఫ్ దేశాలలో ఐక్య అరబ్ రిపబ్లిక్(యుఏయి) అసమానతలు విపరీతంగా ఉన్న సమాజం. దాని జనాభాలో కేవలం 13శాతం మంది మాత్రమే పౌరులు, మిగిలిన వారంతా వలస కూలీలే. ఆధునిక బానిసదేశంగా దాన్ని పరిగణిస్తారు. సంపదల అసమానతల గురించి ఫ్రెంచి ఆర్థికవేత్త గాబ్రియెల్ జక్‌మాన్ చేసిన విశ్లేషణ ప్రకారం అమెరికాలో కేవలం 19 మంది ధనికుల వద్ద 14శాతం వరకు జాతీయ ఆదాయం పోగుపడింది. దాని చరిత్రలో ఎన్నడూ సంపద ఇలా కేంద్రీకతం కాలేదు.పదిశాతం ధనికుల వద్ద 50 శాతం ఆదాయ వృద్ధి ఉండగా దిగువ 50శాతం మంది వద్ద 15 నుంచి 20శాతమే ఉన్నట్లు కూడా జక్‌మాన్ చెప్పాడు.అమెరికా ఆర్థిక వ్యవస్థ వినిమయ ఖర్చు మీద ఆధారపడేట్లు చేశారు. పదిశాతం మంది ధనికులు యాభై శాతం ఖర్చు చేస్తుండగా ఇటీవలి కాలంలో దిగువ 60శాతం వాటా తగ్గిపోతున్నట్లు తేలింది.పారిశ్రామిక వద్ధి తగ్గటం, దిగుమతుల మీద ఆధారపడటం, కార్మికులకు వేతనాల పెరుగుదల మందగించటంతో రాబడి తగ్గటం వంటి కారణాలు అత్యధికుల్లో వినిమయం పడిపోవటానికి దారి తీస్తున్నది.1950 దశకంలో అమెరికా జీడీపీలో ఉత్పాదకరంగం వాటా 25శాతం ఉండగా ఇప్పుడు పదిశాతానికి పడిపోయింది.ఫైర్ రంగం అంటే ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియలెస్టేట్ వాటా 1947లో పదిశాతం ఉండగా ఇప్పుడు 21శాతానికి చేరింది. ఈ రంగం వృద్ధి కార్పొరేట్ కంపెనీలు, వాటిలో పని చేసే నిపుణులకు తప్ప సాధారణ కార్మికులకు రాబడి పెరగదు. తలసరి జీడీపీ పెరగవచ్చుగానీ జనాల జీవన ప్రమాణాలు ఆమేరకు పెరగటం లేదు.ప్రపంచ ఇనీక్వాలిటీ లాబ్ (అసమానతల ప్రయోగశాల) సమాచారం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో ఒక శాతం మంది చేతుల్లో 40.1శాతం సంపద పోగుపడగా రాబడిలో వారి వాటా 22.6శాతం ఉంది.(కొందరి అంచనా మేరకు 2022లో 25శాతం ఉంది) బ్రిటీష్ వారి ఏలుబడిలో 1922 నుంచి 1947 వరకు రాబడిలో ఎగువ ఒకశాతం వాటా 20-21శాతం మధ్య ఉందని అంచనా. అది స్వాతంత్ర్యం తరువాత 1961నాటికి 13శాతానికి తగ్గింది.1991 నుంచి అమలు చేసిన నూతన ఆర్థిక విధానాల ఫలితంగా బ్రిటీష్ కాలం నాటి కంటే సంపద, రాబడి కేంద్రీకరణ ఎక్కువైంది. అమెరికాలో పాతకాలం నాటి రాక్‌ఫెల్లర్, ఫోర్డ్, జెపి మోర్గాన్ వంటి వారిని వెనక్కు నెట్టి ఇప్పుడు ఎలన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్‌బెర్గ్ వంటివారు ఎలా ముందుకు వచ్చారో మనదేశంలో టాటా, బిర్లా, గోయంకాలను దాటి అంబానీలు, అదానీలు దూసుకుపోవటాన్ని మనం చూడవచ్చు. ప్రపంచంలో ఆదాయ అసమానతల పెరుగుదల గురించి ఎంత చెప్పుకున్నా తరగదు. అమెరికాలో 2025 వివరాలను చూసినపుడు ఒక కంపెనీ సిఇఓ-కార్మికుడి వేతన వ్యత్యాసం ఆకాశానికి అంటినట్లు తేలింది. టెస్లా కంపెనీలో ఒక కార్మికుడి మధ్యగత ఆదాయం కంటే దాని అధిపతి ఎలన్ మస్క్‌కు 25లక్షల రెట్లు ఉందన్నది నమ్మలేని నిజం.అమెరికా కార్మిక సంఘాల సమాఖ్య ఎఎఫ్‌ఎల్-సిఐఓ వార్షిక వేతన నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. స్టాండర్డ్ అండ్ పూర్ 500 కంపెనీల జాబితాను పరిశీలించినపుడు మధ్యగత వేతనంతో పోల్చితే ఉన్నతాధికారులకు 285రెట్లు అదనంగా ఇస్తున్నారు. ఇదే కంపెనీల సిఇఓల వేతనం 1,700శాతం ఎక్కువ.

# తొలి టెస్టులో లంక చిత్తు..




## 165 రన్స్ తేడాతో భారత్ ఘనవిజయం

## 10 వికెట్లతో చెలరేగిన మానవ్ సుతార్

## సిరీస్ లో 1-0 ఆధిక్యంలో టీమ్ ఇండియా

గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. దేశానికి ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ (ఔజ) ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది. రెండో ఇన్నింగ్స్‌లో 24 ఏళ్ల మానవ్ సుతార్ అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో లంక వెన్నువిరిచాడు. కేవలం 55 రన్స్ మాత్రమే ఇచ్చి ఏకంగా 6 వికెట్లు పడగొట్టి తన తొలి 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో తీసిన 4 వికెట్లతో కలిపి మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 2/16 తో అద్భుత సహకారం అందించగా, పేసర్లు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో వికెట్ దక్కించుకున్నారు. దినేష్ చండిమాల్ కంకషన్ కారణంగా వైదొలగడం, అతడి స్థానంలో వచ్చిన పసిందు సూరియబండార గోల్డెన్ డకౌట్ అవ్వడం లంకను కోలుకోలేని దెబ్బతీసింది. కెప్టెన్ ధనంజయ డి సిల్వా, సొనాల్ దినుష కాసేపు పోరాడినా భారత స్పిన్ దాడిని తట్టుకోలేకపోయారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియా, సాయి సుదర్శన్ స్థానంలో నంబర్ 3 లో వచ్చిన దేవదత్ పడిక్కల్ క్లాసిక్ సెంచరీ (167) తో తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్ (82), ధ్రువ్ జురెల్ (51) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో సొనాల్ దినుష సెంచరీ, నిరోషన్ డిక్వెల్లా (80) పోరాటంతో 284 రన్స్ చేయగా, ఇండియాకు 178 పరుగుల భారీ లీడ్ లభించింది.రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా 193 పరుగులకు ఆలౌట్ అయింది. రిషభ్ పంత్ కేవలం 53 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, టెస్ట్ క్రికెట్ చరిత్రలో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. పడిక్కల్ 44, రాహుల్ 35 రన్స్ చేసి సహకరించారు. గాలేలో అత్యధిక విజయవంతమైన ఛేజ్ 344 మాత్రమే కాగా, 372 రన్స్ ఛేజింగ్‌లో లంక ఏ దశలోనూ విజయం వైపు సాగలేకపోయింది. చారిత్రక 600వ టెస్టులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన గిల్ సేన డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో కీలకమైన ఆధిక్యాన్ని దక్కించుకుంది.కాగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో ఘన విజయం సాధించినప్పటికీ భారత్ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ తర్వాతి స్థానంలోనే కొనసాగుతోంది. ఈ మ్యాచ్ ఫలితం అనంతరం భారత్ పాయింట్ పర్సంటేజీ పెరిగింది. కానీ టేబుల్‌లో పొజిషన్‌లలో మాత్రం ఎలాంటి తేడా లేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా 53.33 పర్సంటేజీతో ఐదో స్థానంలో ఉంది. తాజా మ్యాచ్ ఫలితం పట్టికలో ఏ జట్టు స్థానాన్ని కూడా ప్రభావితం చేయలేదు. అయితే భారత్ పర్సంటేజీ మాత్రం 48.15 నుంచి 53.33కు పెరిగింది.

అదే సమయంలో శ్రీలంక 41 నుంచి 33.33 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఐదో ప్లేస్‌లో ఉండగా, శ్రీలంక ఆరో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, బంగ్లాదేశ్ మాత్రం భారత్ కంటే మెరుగైన ప్లేస్‌లో ఉంది. ఆ జట్టు రీసెంట్‌గా ఆస్ట్రేలియాపై సాధించిన విజయమే అందుకు కారణం. బంగ్లా ప్రస్తుతం 66.67 పాయింట్ పర్సంటేజీతో నాలుగో స్థానంలో ఉంది. ఇక ఈ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 77.78 శాతంతో టాప్‌లో ఉంది. సౌతాఫ్రికా 75 శాతంతో రెండో స్థానంలో ఉంది. ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో ఐదింట నెగ్గింది. మరో నాలుగు టెస్టుల్లో ఓడిపోగా, ఒకటి డ్రా చేసుకుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫైనల్ చేరుకోవాలంటే ఇకపై గిల్ సేన ఆడనున్న ప్రతీ టెస్టు కీలకం అనే చెప్పాలి. ఈ సిరీస్‌లో భారత్ తమ తదుపరి మ్యాచ్ ఈనెల 23న కొలంబో వేదికగా ఆడనుంది. ఈ పర్యటన తర్వాత టీమ్‌ఇండియా ఈ ఏడాది నవంబర్‌లో న్యూజిలాండ్ వెళ్లాల్సి ఉంది. అక్కడ ఆతిథ్య జట్టుతో భారత్ రెండు మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత సొంత గడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పోటీపడాల్సి ఉంది. ఈ సిరీస్ 2027 ఫిబ్రవరిలో ఉండే అవకాశం ఉంది. ఆసీస్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించడంతో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే భారత్‌కు ఇకపై ఆడనున్న ప్రతి టెస్టు నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఎనిమిదింట్లో ఏడు నెగ్గి ఒకటి ఓడిపోతే అప్పుడు భారత్ 68.52 పర్సంటేజీతో ఉంటుంది. అదే ఆరు టెస్టుల్లో విజయం సాధించి రెండు మ్యాచ్‌ల్లో పరాజయం పాలైతే పాయింట్ పర్సంటేజీ 62.96 గా ఉంటుంది. భారత జట్టుకు ఎటువంటి పెనాల్టీ పాయింట్లు విధించకపోతేనే ఈ పరిస్థితులు సాధ్యమవుతాయి. కాబట్టి, శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని టీమ్‌ఇండియా రాబోయే సిరీస్‌ల్లో పొరపాట్లకు ఏమాత్రం తావు లేకుండా ఆడాల్సి ఉంటుంది.

# టీమిండియా మైండ్ గేమ్ అదుర్స్!




శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ ఐదో రోజు ఆటలో టీమ్ ఇండియా యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన మైండ్ గేమ్‌తో లంక వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లాను బోల్తా కొట్టించాడు. బ్యాటింగ్ చేస్తున్న డిక్వెల్లాను క్లోజ్ ఫీల్డింగ్ లో ఉన్న జైస్వాల్ మాటలతో రెచ్చగొట్టి పెద్ద షాట్ ఆడేలా టెంప్ట్ చేశాడు. జైస్వాల్ వేసిన ఈ మైండ్ ట్రాప్ లో పడిన డిక్వెల్లా ఆ మరుసటి బంతికే భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు.డిక్వెల్లా క్రీజులో ఉన్నప్పుడు జైస్వాల్ దగ్గరగా వచ్చి మాటల యుద్ధం స్టార్ట్ చేశాడు. "కమాన్ యార్, ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఎన్నో షాట్లు ఆడావు కదా, ఇప్పుడు ఏదైనా చూపించు. డీప్ స్క్వేర్ లెగ్ వైపు సిక్స్ కొట్టు" అని జైస్వాల్ రెచ్చగొట్టాడు. దీనికి డిక్వెల్లా రియాక్ట్ అవుతూ, "ఇప్పుడు అవసరం లేదు, నన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లు, అప్పుడు సిక్స్ కొట్టి చూపిస్తా" అని బదులిచ్చాడు. వెంటనే జైస్వాల్ స్పందిస్తూ "తప్పకుండా తీసుకెళ్తాం, నువ్వు ఒక్క సిక్సర్ కొట్టు, నిన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లే బాధ్యత నాది" అని ఊరించాడు. ఈ మాటలతో ఏకాగ్రత కోల్పోయిన డిక్వెల్లా భారీ షాట్ కొట్టాలనే తొందరపాటులో పడ్డాడు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుసగా సంధించిన షార్ట్ పిచ్ బౌన్సర్లలో ఒకదానిని ఆడే క్రమంలో బంతి ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి చిక్కింది. దాంతో లంక కీలక వికెట్ కోల్పోయింది. జైస్వాల్ తెలివిగా ఆడిన మైండ్ గేమ్ ఇండియాకు ఒక క్రూషియల్ బ్రేక్ త్రూ అందించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. భారత్ కు ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది.




# మూడో స్థానంపై చర్చలను కొట్టిపడేసిన పడిక్కల్

**స్పోర్ట్స్ డెస్క్:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో వన్‌డౌన్ బ్యాటర్‌గా వచ్చిన దేవదత్ పడిక్కల్(167) అద్భుతమైన శతకం చేశాడు. దీంతో దాదాపు రెండేళ్ల తర్వాత భారత తరఫున టెస్టుల్లో వన్ డౌన్ బ్యాటర్ సెంచరీ చేశాడు. సాయి సుదర్శన్ గాయం కారణంగా దూరం కావడంతో వచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కంటే ముందు జరిగిన వార్మప్ మ్యాచ్‌లోనూ పడిక్కల్ సెంచరీతో మెరిశాడు. దీంతో మూడో స్థానంలో అద్భుతమైన ప్లేయర్ దొరికాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అంతేకక కొందరు అయితే సాయి సుదర్శన్‌తో పడిక్కల్‌ను పోలుస్తున్నారు.వన్‌డౌన్ బ్యాటింగ్ విషయంలో వస్తున్న చర్చలపై పడిక్కల్ స్పందిస్తూ... తాను ఇలాంటి రేస్‌కు దూరంగా ఉంటానని.. అవకాశం వచ్చినప్పుడు ఏ స్థానంలోనైనా నిరూపించుకోవడానికి సిద్ధమని స్పష్టం చేశాడు. మూడో స్థానం తనకు సుదీర్ఘం కాలం వచ్చేసినట్లు బయట చాలా చర్చ సాగుతోందని, కానీ, తనకు అలాంటివి ఇష్టం ఉండదని తెలిపాడు. ఎప్పుడు, ఏ స్థానంలో అవకాశం వచ్చినా సిద్ధంగా ఉంటానని, అంతేకానీ, ఎంపిక గురించి తనకు ఎలాంటి ఆందోళన లేదని పడిక్కల్ వెల్లడించాడు.పోటీ ఎక్కువ ఉన్న సమయంలో ఇక్కడ ఆటే కొలమానమని, మనం బాగా ఆడకపోతే జట్టులో కొనసాగడం కష్టమని క్రీడల్లోనే కాదు.. ఉద్యోగంలోనూ అంతేని పేర్కొన్నాడు. సరైన ప్రదర్శన ఇవ్వకపోతే అవకాశాలు రావని, ఛాన్స్ వస్తే మాత్రం పరుగులు చేసేందుకు వందశాతం ప్రయత్నిస్తామని, అలా చేస్తే మరిన్ని మ్యాచులు ఆడొచ్చని తెలుసని పడిక్కల్ తెలిపాడు.

# కోహ్లీ సలహాలు నా జీవితాన్నే మార్చేశాయి: ఇంగ్లండ్ క్రికెటర్

**స్పోర్ట్స్ డెస్క్:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి సామాన్యులతో పాటు సెలబ్రిటీల్లో కూడా అభిమానులు ఉన్నారు. అంతేకాక అతడు ఎంతో మందికి యువ ప్లేయర్లకు స్ఫూర్తిగా నిలిచాడు. ఇక అంతర్జాతీయ, దేశవాళీ, ఇతర లీగ్స్ సమయంలో తన సహచరులకు విలువైన సలహాలు ఇచ్చేవాడు. ఈ క్రమంలోనే కోహ్లీ సలహాలతో తమలో మార్పులు వచ్చిందని అనేక మంది యువ క్రికెటర్లు తెలిపారు. తాజాగా ఇంగ్లండ్ యువ క్రికెటర్ కూడా కింగ్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. మరి.. ఆ ప్లేయర్ ఎవరు, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...ఓ ఇంటర్నేషనల్ ఛానల్‌తో ఇంగ్లండ్ యువ క్రికెటర్ జార్డన్ కాక్స్ మాట్లాడుతూ.. కోహ్లీ గురించి పలు విషయాలను వెల్లడించాడు. ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తుది జట్టులో ఆడే అవకాశం దక్కలేదని, అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో విరాట్‌తో గడిపిన క్షణాలు తన జీవితాన్నే మార్చేశాయని కాక్స్ వెల్లడించారు.క్రికెట్‌లో పెద్ద మ్యాచులు, అరంగేట్రం సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో కోహ్లీ తనకు అద్భుతమైన సలహా ఇచ్చాడని కాక్స్ తెలిపాడు. జీవితంలో ఒక్కసారే అరంగేట్రం వస్తుందని, మన కష్టపడిన వారి త్యాగాలను గుర్తుంచుకుని మైదానంలో ప్రతిభను చాటుకోమని కోహ్లీ ధైర్యం చెప్పినట్లు అతడు గుర్తుచేసుకున్నాడు.న్యూజిలాండ్‌తో జరగాల్సిన తన తొలి టెస్ట్ మ్యాచ్‌కు కేవలం మూడు రోజుల ముందు గాయపడటంతో కాక్స్ మానసికంగా కుంగిపోయాడు. ఆ సమయంలో ఇక క్రికెట్ ఆడలేనేమోనని భయపడిన తనకు కోహ్లీ చెప్పిన మాటలు ధైర్యాన్ని ఇచ్చాయని కాక్స్ తెలిపాడు. మైదానంలో కోహ్లీ ఎంత దూకుడుగా ఉంటాడో, బయట అంతకంటే వినయంగా, దయ ఉంటాడని అతడు పేర్కొన్నాడు. మైదానంలో అగ్రెసివ్‌గా ఉంటూనే, బయట వారితో ఎలా ప్రవర్తించాలనేది కోహ్లీని చూసి నేర్చుకున్నానని కాక్స్ వెల్లడించాడు.

# రవీంద్ర జడేజా సరికొత్త చరిత్ర..




శ్రీలంకతో గాలే అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జడేజా, టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ప్రస్తుతం ఐసీసీ పురుషుల టెస్ట్ ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న జడేజా, మూడో రోజు ఆటలో లంక బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టి ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు సోమవారం ఉదయం సెషన్‌లో శ్రీలంక టెస్ట్ కెప్టెన్ ధనంజయ డి సిల్వాను ఔట్ చేయడం ద్వారా జడేజా తన వికెట్ల ఖాతాను తెరిచాడు. అనంతరం మూడో సెషన్‌లో కేశర నువాంత వికెట్‌ను పడగొట్టి తన టెస్ట్ కెరీర్‌లో 350 వికెట్ల మైలురాయిని లాంఛనంగా అధిగమించాడు. 2012లో టీమిండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా, గాలేలో తన 90వ టెస్ట్ మ్యాచ్ ఆడుతూ ఈ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తరఫున 350 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టిన ఐదో బౌలర్‌గా జడేజా రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 619 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు (1990-2008 మధ్య 132 టెస్టులు). కుంబ్లే తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (537 వికెట్లు), కపిల్ దేవ్ (434 వికెట్లు), హర్భజన్ సింగ్ (417 వికెట్లు) ఉన్నారు. ఇప్పుడు వారి సరసన జడేజా సగర్వంగా నిలిచాడు. కేవలం బౌలింగ్‌లోనే కాకుండా, ఆల్ రౌండర్‌గానూ జడేజా ప్రపంచ స్థాయి రికార్డును నెలకొల్పాడు. టెస్టుల్లో 4,000 కంటే ఎక్కువ పరుగులు చేసి, 350కి పైగా వికెట్లు తీసిన ప్రపంచంలోనే నాలుగో క్రికెటర్‌గా, భారత్ తరఫున దిగ్గజం కపిల్ దేవ్ తర్వాత రెండో ఆటగాడిగా నిలిచాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన దిగ్గజాల జాబితాలో.. కపిల్ దేవ్ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. అతడు 131 టెస్టుల్లో 5,248 పరుగులు, 434 వికెట్లు సాధించాడు. ఇయాన్ బోథమ్ (ఇంగ్లాండ్).. 102 టెస్టుల్లో 5,200 పరుగులు, 383 వికెట్లు.. డేనియల్ వెట్టోరి (న్యూజిలాండ్).. 113 టెస్టుల్లో 4,531 పరుగులు, 362 వికెట్లు.. రవీంద్ర జడేజా (భారత్).. 90 టెస్టుల్లో 4,108 పరుగులు.. 350ం వికెట్లు జూన్ 2026లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు ఎంపిక కాని జడేజా, లంకతో సిరీస్‌లో తిరిగి జట్టులోకి వచ్చి సత్తా చాటాడు. ఇప్పటివరకు 134 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 4,108 పరుగులు పూర్తి చేసిన జడేజా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 13 పరుగులు చేశాడు. తాజా ప్రదర్శనతో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు.



# అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

### - వాయిదా వార్తలను ఖండించిన టీమ్

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ - వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పు లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# వియత్నాం టూర్‌లో సమంత, రాజ్ నిడుమోరు



**టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం వియత్నాంలో తన భర్త, ప్రముఖ దర్శక-నిర్మాత రాజ్ నిడిమోరు తో కలిసి బేబీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే తాము మొదటి బిడ్డకు స్వాగతం పలకబోతున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేకమైన క్షణాలను ఆస్వాదించేందుకు ఈ క్యూట్ కపుల్ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు.అక్కడి సుందరమైన ప్రదేశాలను చుట్టేయడంతో పాటు, పలు రకాల ఫన్ యాక్టివిటీస్‌లో సమంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అక్కడి ప్రత్యేకమైన స్థానిక ఫుడ్‌ను టేస్ట్ చేస్తూ ఎంజాయ్ చేసిన వీడియోలు, ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ బేబీమూన్ పిక్స్ మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా, టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.**

# 24న మహాకాళి ఫస్ట్ గ్లింప్స్



పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుం డగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# టాక్సిక్ .. పెద్దల సినిమా మాత్రమే

### - పిల్లలు చూడొద్దన్న నటుడు యశ్

సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్ యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకోవాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం' అని చెప్పారు. ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్ మాట్లాడారు. విమర్శలను తోసిపుచ్చారు. 'ఈ చిత్రం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. కథ నిర్దిష్టమైన దిశకు చేరుకోవాలంటే ప్రతి పాత్రలోని వేర్వేరు పొరలను ఆవిష్కరించడం చాలా ముఖ్యం. ట్రైలర్, పాటలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవి కేవలం రెండు పాత్రల మధ్య ప్రేమను ఆవిష్కరించే సన్నివేశాలు మాత్రమే. వాటిని అలా మాత్రమే చూడండి. గీతూ మోహన్‌దాస్ ఒక దర్శకురాలు.. మహిళలకు కూడా భావోద్వేగాలు పంచుకునే హక్కు ఉంటుంది. కేవలం పబ్లిసిటీ కోసం కాకుండా, కథలోని ప్రాధాన్యతను బట్టే ఆయా సన్నివేశాలు చిత్రీకరించాం' అని యశ్ అన్నారు.

# రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్



అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.

# ఓటిటిలోకి శ్రీనివాస మంగాపురం

తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే



ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613